ప్రజాశక్తి

గురువారం 29 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మైనింగ్‌పై జనాగ్రహం

- ప్రజల వ్యతిరేకతతో నిలిచిపోయిన ప్రజాభిప్రాయసేకరణ
- అనుమతులు రద్దు చేసే వరకూ పోరాడతాం : గ్రామాల ప్రజలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, ఆనందపురం

కుసులవాడ కొండపై మైనింగ్‌తో తమ జీవనోపాధికి ప్రమాదం వాటిల్లుతుందని, బ్లాస్టింగ్ చెయ్యం అంటూ నోటి మాట ద్వారా చెబుతూనే నివేదికలో బ్లాస్టింగ్ చేస్తున్నట్లు పేర్కొనడం చూస్తే తమనే కాదు అధికార యంత్రాంగాన్ని మైనింగ్ అనుమతులు పొందిన విఆర్ ఇన్‌ఫ్రా టెక్నాలజీస్ వారు మోసం చేశారంటూ గ్రామాలకు చెందిన ప్రజలు, రైతులు, మహిళలు బుధవారం తిరుగుబాటు చేశారు. పరిస్థితి విషమించక ముందే ప్రజాభిప్రాయ సేకరణ తంతును రద్దుచేయాలని జిల్లా అధికారులు నిర్ణయించడం కనిపించింది. భీమునిపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ మైనింగ్‌పై ఇంతవరకూ నోరెత్తి మాట్లాడకపోవడం వెనుక ఈ గ్రామాల ప్రజల్లో ఈ పబ్లిక్ హియరింగ్ సందర్భంగా చర్చించుకోవడం కనిపించింది. ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఇఐఎ) నివేదికను అస్సలు తాము అంగీకరించబోమని మైనింగ్ అనుమతులను రద్దు చెయ్యాలని చిన్నయ్యపాలెం, ఇచ్ఛాపురం, కుసులవాడ తదితర గ్రామాల ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తిరగబడ్డారు. గందరగోళం మధ్య జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, విశాఖ జిల్లా ఆర్‌డిఒ

మిగతా 2లో..

ఇది ప్రజా విజయం : సిపిఎం

విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులువాడ మైనింగ్ ప్రజాభిప్రాయంపై ప్రజల తిరుగుబాటుతో రద్దు చేయడం ప్రజా విజయం అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. జగదాంబ సమీపంలోని సిపిఎం కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, మైనింగ్‌పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు వ్యతిరేకంగా ప్రజలు తీవ్ర తిరుగుబాటు చేశారన్నారు. దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం క్వార్ట్ జెట్ మైనింగ్ ఖనిజ తవ్వకాల లీజు ప్రతిపాదనలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన వైఖరిని వెంటనే ప్రకటించాలని, ప్రజల పక్షాన

మిగతా 2లో..

అన్ని లే-అవుట్లలో గృహ నిర్మాణ పనులు

జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి-విశాఖపట్నం : విశాఖ జిల్లాలోని అన్ని లే-అవుట్లలో వచ్చే సోమవారం నుంచి గృహ నిర్మాణ పనులు జరగాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత గుత్తేదారులు, అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతిపై గుత్తేదారులు, డీఈఈ, ఈఈలు, సహాయ ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా గుత్తేదారులు, అధికారుల వారీగా సాధించిన ప్రగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 100 రోజుల్లో 70 వేల గృహాలు పూర్తిచేసేలా ప్రణాళికలు రచించడం జరిగిందని తెలిపారు. ఇందుకు ప్రతి వారమూ 10 వేల ఇళ్లు పూర్తికావాల్సి ఉండగా, ఆశించిన మేర పనులు జరగడం లేదన్నారు. జిల్లాలో ఇసుక కొరత లేదని, సిమెంట్ సమస్య కూడా తీరబోతుందని తెలిపారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన నిధులు కూడా మంజూరు అవుతున్నాయని కలెక్టర్ గుత్తేదారులకు వివరించారు. కావున గుత్తేదారులు ఇళ్ల నిర్మాణపు పనులు మరింత వేగవంతం చేయాలని, అందుకు తగిన విధంగా లేబర్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వచ్చే సమావేశానికి జిల్లాలో ఘననీయంగా ప్రగతి కనిపించాలని, ఆ

మిగతా 2లో..

9 మంది ఎస్ఐలు బదిలీ

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలో 9 మంది ఎస్ఐలను బుధవారం ఎస్పి ఎం.దీపిక బదిలీచేశారు. బదిలీ అయిన వారికి పోస్టింగ్‌లు కేటాయించారు.

ఎస్ఐ పేరు	ప్రస్తుతస్థానం	బదిలీస్థానం
ఎం.ఉపేంద్ర	కెడిపేట	యలమంచిలిరూరల్
కె.సావిత్రి	డిఎస్‌బి అనకాపల్లి	యలమంచిలి టౌన్
టి.మల్లేశ్వరరావు	పరవాడ	దేవరాపల్లి
ఆర్.ధనుంజయ	సబ్బవరం	కె.కోటపాడు
జి.నారాయణరావు	చీడికాడ	వి.మాడుగుల
బి.జోగారావు	పాయకరావుపేట	చోడవరం
పి.రామారావు	సిఎంఎస్ అనకాపల్లి	గొలుగొండ
సిహెచ్ భీమరాజు	నర్సీపట్నం రూరల్	నాతవరం
పి.దామోదర్ నాయుడు	వి.మాడుగుల	మాకవరపాలెం

గంజాయి, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి : డిజిపి

▶ వార్త మెయిన్‌లో..

265 కిలోల గంజాయి స్వాధీనం

▶ వార్త మెయిన్‌లో..

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై 5న ధర్నా

▶ వార్త 8లో..

పోర్టు కార్మికుల సమ్మె విరమణ

▶ వార్త 2లో..

బషీర్‌బాగ్ అమరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న లోకనాథం తదితరులు

విద్యుత్ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వం

సంస్మరణ సభల్లో వామపక్ష నాయకులు

వార్తలు 8లో..

సాగు అంతంతే...

- 85 వేల ఎకరాల్లో ఖరీఫ్ పంట
- 68 వేల ఎకరాల్లో వరి
- పడిపోతున్న చెరకు సాగు

అడ్డూరులో సాగుకాని భూములు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు సంతృప్తికరంగాలేదు. సీజన్ ఆరంభం నుంచి సకాలంలో వర్షాలు లేకపోవడం, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఆకుమడులు దెబ్బతినడంతో ఆ ప్రభావం పంట సాగుపై పడింది. జలాశయాలు, చిన్న నీటిపారుదల వనరుల కింద వరి పంట సాగు జరుగుతోంది. చెరువుల్లో సంపూర్ణంగా నీరులేక ఉడుపులు చేయలేని స్థితివుంది. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 1,86,937 ఎకరాలకు వ్యవసాయశాఖ గణాంకాల ప్రకారం ఈ నెల 23 నాటికి 85,727 ఎకరాల్లో వివిధ పంటలు నమోదయ్యాయి. 2022లో ఆగస్టు 23 నాటికి 1,13,800 ఎకరాలు, 2023లో 66,795 ఎకరాల్లో పంట సాగైంది. గతేడాది కంటే ఈ ఏడాది పంట సాగులో మెరుగుదల ఉన్నప్పటికీ

మిగతా 2లో..

వ్యవసాయశాఖ డివిజన్ల వారీగా వరి సాగు

డివిజన్	సాధారణం	నమోదు(ఎకరాల్లో)
అనకాపల్లి	16,267	2,867
యలమంచిలి	20,982	9,895
చోడవరం	32,680	21,137
పాయకరావుపేట	34,130	18,307
నర్సీపట్నం	28,742	16,502

మొదటి పేజీ తరువాయి..

మైనింగ్‌పై జనాగ్రహం

హుస్సేన్, కాలుష్య నియంత్రణ అధికార్లు తమలో తాము వేదికపై చర్చించుకున్నారు. ఆ తర్వాత మైనింగ్‌పై ప్రజాభిప్రాయసేకరణను రద్దుచేస్తున్నామని జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. దీంతో ప్రజలు శాంతించారు. ఆనందోత్సాహాలతో నినాదాలు చేశారు.

నెల రోజులుగా ప్రజాశక్తిలో వరుస కథనాలు...

ఈ ఏడాది జులైలో 27న కుసులవాడ కొండపై జిల్లా కలెక్టర్, భీమిలి ఆర్‌డిఒ, జిల్లా అటవీ అధికారి, పరిశ్రమల మేనేజర్, జియాలజీ, ఆనందపురం తహశీల్దార్లకు పై నుంచి వచ్చిన లిఖిత పూర్వక ఆదేశాలను సేకరించిన ప్రజాశక్తి దినపత్రిక ఇక్కడ మైనింగ్‌కు సన్నాహాలు చేస్తున్నారన్న అంశాలను వరుస కథనాల ద్వారా ఆనందపురంలోని పలు గ్రామాల ప్రజలకు సమాచారం అందించింది. ఆనాటి నుంచి సిపిఎం విశాఖ జిల్లా నేతలు ఈ ప్రాంతంలో పర్యటనలు చేస్తూ మైనింగ్ చర్యలను ప్రభుత్వం నిలుపుదల చేసి 54 గ్రామాలకు చెందిన ప్రజల జీవనాన్ని కాపాడాలంటూ పలు ఆందోళనలను చేపట్టింది. మైనింగ్ పై సమాచారం పోగు చేసుకుని వరుస కథనాలను ప్రజాశక్తి ప్రచురణ చేసింది.

ఇది ప్రజా విజయం : సిపిఎం

నిలబడాలని విజ్ఞప్తి చేశారు. తొలుత ప్రాజెక్టుపై పర్యావరణ ప్రభావ అంచనా తయారుచేసిన ఇహెచ్‌ఎస్ 360 ల్యాబ్స్ యొక్క ప్రతినిధి ప్రాజెక్టుపై పర్యావరణ ప్రభావ అంచనా నివేదికలో పేర్కొన్న అంశాలను కప్పిపుచి బ్లాస్టింగ్ జరపరని, కేవలం ఓపెన్ మైనింగ్‌లో గ్రావెల్ మాత్రమే తవ్వుతారని అబద్ధాలు చెప్పటంతో సిపిఎం నాయకులు అడ్డు తగిలి అధికారిని నిలదీసినట్లు తెలిపారు. దీంతో ఖంగు తిన్న అధికారి మళ్లీ సభను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేశారని, సిపిఎం నాయకులు నివేదికలో ఉన్న అంశాలను బహిరంగపర్చడంతో ప్రజలందరూ ఆందోళనకు దిగారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టరు, పొల్యూషన్ అధికారులను ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని, మైనింగ్ లీజును పూర్తిగా రద్దు చేయాలని ప్రజలందరూ ముక్త కంఠంతో ముందుకు దూసుకొచ్చి ప్రజాభిప్రాయ సేకరణను జరగనీయకుండా అడ్డుకున్నారని వివరించారు. దీంతో అనివార్యంగా జాయింట్ కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేస్తూ ప్రకటన చెయ్యాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రజాగ్రహాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం గౌరవించి మైనింగ్ లీజు ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

క్వార్ట్ జైట్ మైనింగ్‌పై మొదటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అనేక అనుమానాలకి తావిస్తుందన్నారు. పర్యావరణ ప్రభావ నివేదికను కుసులువాడ గ్రామ సచివాలయంలో పెట్టలేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ వెబ్‌సైట్ లో కూడా పెట్టలేదని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ తేదీని కూడా చుట్టూ ఉన్న గ్రామ ప్రజలకు తెలియజేయలేదన్నారు. అత్యంత రహస్యంగా ఈ తంతు కొనసాగించి కాంట్రాక్టర్ కు కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేసిందని విమర్శించారు. వాస్తవంగా కుసులువాడ క్వార్ట్ జైట్ మైనింగ్‌ను 2022లో వైసిపి ప్రభుత్వం విఆర్ ఇన్‌ఫ్రా సంస్థకు 20 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వాలని రహస్యంగా అనుమతిచ్చిందని గుర్తు చేశారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాభిప్రాయ సేకరణ చేసి ఈసంస్థకు ఇవ్వాలని తీవ్ర ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మైనింగ్‌పై జరిగే నష్టాలను వివరించారు.

50 గ్రామాలకు కాలుష్యం

సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపల్లి పైడిరాజు మాట్లాడుతూ, 50 గ్రామాలకు చెందిన ప్రజలను కాలుష్య కోరల్లో చిక్కుకునేలాగ కుసులవాడ కొండ మైనింగ్ ఉందని, దీనిని సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు.

చిన్నయ్యపాలెంలో విజయోత్సవం

ఆనందపురం : కుసులవాడ మైనింగ్ ప్రజాభిప్రాయ సభను రద్దు చేయడంతో చిన్నయ్యపాలెంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు, గంగారావు మాట్లాడుతూ, ప్రజల ఐక్యతతోనే ఇది సాధ్యమైందన్నారు. అధికారులు, నాయకులు తప్పుడు దారులు వెతుకుతూ కొండలను ధ్వంసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని. దీనిని ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బాకురుపాలెంలో గాన్ మెరీన్ ప్రోడక్ట్ సీ ఫుడ్ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థాల వల్ల నీరు కలుషితమై దుర్వాసన వస్తుందని గ్రామస్తులు సిపిఎం నాయకులు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, నాయకులు రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, ముద్దాడ రాము, వి.నాగరాజు, సమ్మటి గున్న, భాగం లక్ష్మి, కృష్ణాచార్య, పంపాన సూర్యనారాయణ, ఎఎన్‌ఆర్, చిల్ల అప్పారావు, ఈశ్వరరావు, కొత్తయ్యరెడ్డి, హప్పకొండ పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

మొదటి పేజీ తరువాయి..

సాగు అంతంతే....

కాలాన్ని కొలమానంగా చూసినప్పుడు ఇదంత సంతృప్తికరంగాలేదు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణంలో వరి పంట భాగం అత్యధికం ఉంది. వరి సాధారణ సాగు 1,32,802 ఎకరాలకు, ఈ నెల 23 నాటికి 68,710 ఎకరాల్లో ఉడుపులు జరిగాయి. అత్యధికం రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాలు, నర్సీపట్నం, చోడవరం డివిజన్ల పరిధిలోని చిన్న నీటి వనరుల కింద వరి సాగు జరిగింది.

తుమ్మపాల, తాండవ, ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ ప్రభుత్వం నిలిపివేయడంతో చెరకు సాగు పడిపోయింది. ఈ ఏడాది 47 వేల ఎకరాల్లో సాగవుతుందని వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఇప్పటివరకు 13,735 ఎకరాల్లో రైతులు చెరకు సాగు చేశారు. ఇందులో 8,292 ఎకరాలు చోడవరం వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలోని చోడవరం, బుచ్చెయ్యపేట, కె.కోటపాడు, చీడికాడ, దేవరాపల్లి మండలాల్లో చెరకు సాగవతోంది. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పనిచేయడంతో ఈ పరిసర ప్రాంతాల్లో కొంత చెరకు సాగవుతోంది. బిల్లులు సకాలంలో అందకపోవడం, మద్దతు ధర లేకపోవడంతో ఈ డివిజన్‌లోనూ చెరకు సాగు తగ్గుతోంది. చోడవరం డివిజన్‌లో 27వేల ఎకరాల్లో చెరకు సాగవుతుందని భావించినా 8,292 ఎకరాలకు పరిమితమైంది. అనకాపల్లి డివిజన్‌లో బెల్లం తయారీపై కొంతమంది రైతులు ఆసక్తి చూపడంతో తుమ్మపాల ఫ్యాక్టరీ క్రషింగ్ నిలిపివేసినా 7,155 ఎకరాలకుగానూ 2,615 ఎకరాల్లో చెరకు వేశారు. యలమంచిలి డివిజన్‌లో 2,805 ఎకరాలకు 907 ఎకరాల్లోనూ, పాయకరావుపేట డివిజన్‌లో వెయ్యి ఎకరాలకుగానూ 45 ఎకరాల్లో, నర్సీపట్నం డివిజన్‌లో 9,352 ఎకరాలకుగానూ 1875 ఎకరాల్లో చెరకు పంట నమోదైంది.

అన్ని లే-అవుట్లలో గృహ నిర్మాణ పనులు

దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ కార్య నిర్వాహక ఇంజినీర్ జి.సత్యనారాయణ, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు సీతారామ్, కెవి.సూర్యరావు, వి.రామకృష్ణ, సహాయక ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కార్మికుల సమ్మె విరమణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం పోర్టులో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యాన బుధవారం నుంచి చేపట్టాల్సిన సమ్మెను విరమించినట్లు అఖిలపక్ష కార్మిక సంఘాల తరపున బి.జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. న్యూఢిల్లీలోని ఐపిఎల్లో మేజర్ పోర్టుల పోర్ట్ అండ్ డాక్ వర్కర్స్ ఆరు ఫెడరేషన్లతో చైర్మన్, బిడబ్ల్యుఎన్ సి, ఎండీ, ఐపిఎ మధ్య అవగాహన కుదిరిందని తెలిపారు. ప్రధాన నౌకాశ్రయాలు, ప్రధాన ఓడరేవుల్లోని ఆరు సంవత్సరాల వేతన ఒప్పందం, పెన్షనరీ ప్రయోజనాలతో సహా ఇతర సేవా పరిస్థితులను సవరించాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘంగా చర్చలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో కొన్నింటిని ఆమోదించడానికి అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సమ్మెను విరమించినట్లు వివరించారు.

10న సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 10వ తేదీన సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ కె.రమాప్రభ తెలిపారు. ఈ సమావేశానికి సీనియర్ సిటిజన్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఎపి ఆర్‌టిఎ టౌన్ ప్రాంతీయ సమావేశం బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి త్రినాధ రావు అధ్యక్షత వహించిన సమావేశంలో రమాప్రభ మాట్లాడారు. ఈ సమావేశంలో ఎస్.జ్యోతీశ్వరరావు, ఎస్.కె హుస్సేన్, కె.ఎం కుమార మంగళం, రమణ, జె.టి గంగారాం, డి.విజ్ఞానంద్, అనపర్తి అప్పారావు, బూర్ల రామారావు, ఎం గణపతి రావు, రాం ప్రభువు తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇసుక కొండ సత్యనారాయణ స్వామి ప్రసాదం అమ్మకాలు ప్రారంభం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్ వద్ద ఉన్న ఇసుక కొండ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం తరుపున అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో ఉన్న విధంగానే ప్రసాదాలు అమ్మకం చేసే కౌంటర్ ఏర్పాటు చేశారు. మెయిన్ రోడ్‌లోని పూర్ణా మార్కెట్ వద్ద నుంచి ఇసుక కొండ వరకు ఇటీవల నిర్మించిన ఘాట్ రోడ్డు ప్రవేశం వద్ద ఏర్పాటుచేసిన కౌంటర్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.

కెజిహెచ్‌లో మంకీ పాక్స్ ప్రత్యేక వార్డు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కెజిహెచ్‌లో మంకీ పాక్స్ వ్యాధి నిర్ధారణ, చికిత్స కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద తెలిపారు. మంకీ పాక్స్ వ్యాధి లక్షణాలు గుర్తించి, వాటి నిర్ధారణ సమయం మధ్యలో, రోగులును ఇసోలేషన్ వార్డుకు తరలించి అక్కడే చికిత్స చేయనున్నట్లు తెలిపారు. కెజిహెచ్‌లో 20 మంచాలతో ఇసోలేషన్ వార్డును ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు.

ఫుల్లీ లోడెడ్ ది ఐక్యూ జెడ్9ఎస్

ప్రజాశక్తి.... విశాఖ కలెక్టరేట్ : ఐక్యూ అధిక పనితీరు గల స్మార్ట్ ఫోన్ బ్రాండ్, ఐక్యూ జెడ్9ఎస్ ప్రో 5జీ, ఐక్యూ జెడ్9ఎస్ 5జీతో సహా పూర్తిగా లోడ్ చేయబడిన ఐక్యూ జెడ్9ఎస్ సిరీస్ పరిశ్రమ బెంచ్‌మార్క్ ను మళ్లీ సెట్ చేయనుందని ఐక్యూ ప్రతినిధి తెలిపారు. నగరంలోని ఒక హోటల్లో ఆయన మీడియాతో మాట్లాడారు.

రన్ ఆఫ్ కచ్‌లో ఎంజి విండ్సర్ నైపుణ్యం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జెస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ వాహనం ఎంజి విండ్సర్ భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ గుజరాత్‌లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్‌లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని ఎంజి మోటార్ విశాఖపట్నం సేల్స్ హెడ్ జాన్సన్ తెలిపారు. ఆర్‌కె.బీచ్‌లోని ఎంజి మోటార్స్ షో రూమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సియువి -ఎంజి విండ్సర్ రన్ ఆఫ్ కచ్ లోని తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించిందని తెలిపారు. త్వరలోనే విశాఖ మార్కెట్‌లో విడుదలకానుందని చెప్పారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.1041/2022 in I.A.540/2021 in O.S.552/2012

Between:
Sri Gujju Naidu…Petitioner/Plaintiff
And:
Kolli Venkata Ramana (died) & others
…Respondents/Defendants

NOTICE

To,
Respondent No.2/ Proposed Legal heir:
Smt. Kolli Sunitha,
W/o. late Venkata Ramana,
Aged about 45 years,
R/at FF3, 1st Floor,
Srivastha Residency,
Bangaramma Metta,
Allipuram, Visakhapatnam-4

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against the respondents, you are therefore required to appear in person or through duly instructed Advocate/Pleader at **10:30 A.M.** on **13-09-2024** in the above Court to answer all material questions, and in case of your failure to do so, the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
M. SIVA RAMA KRISHNA,
Advocate
Visakhapatnam,
Cell: 9848312439.

IN THE HON'BLE COURT OF THE II ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
I.A.1042/2022 in I.A.540/2021 in O.S.552/2012

Between:
Sri Gujju Naidu…Petitioner/Plaintiff
And:
Kolli Venkata Ramana (died) & others
…Respondents/Defendants

NOTICE

To,
Respondent No.2/ Proposed Legal heir:
Smt. Kolli Sunitha,
W/o. late Venkata Ramana,
Aged about 45 years,
R/at FF3, 1st Floor,
Srivastha Residency,
Bangaramma Metta,
Allipuram, Visakhapatnam-4

Please take notice that the petitioner/plaintiff has filed the above I.A. against the respondents, you are therefore required to appear in person or through duly instructed Advocate/Pleader at **10:30 A.M.** on **13-09-2024** in the above Court to answer all material questions, and in case of your failure to do so, the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
M. SIVA RAMA KRISHNA,
Advocate
Visakhapatnam,
Cell: 9848312439.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT S.KOTA
I.A.No.845/2024 in O.S.No.53/2016

Between:
Buddaraju Hemachandra Prabha & 2 others Repted by (GPA Holder) D.V.K.Raju . . . Plaintiffs
And:
K.Chandramathamma (Died) & 2 Others . . . Defendants
To
R-2: Dantuluri Uma Sundari, W/o. D.V.K.Raju, Gorapalli, Residency Flat No. 302, Side of Hawa Mahal, Maharani peta, ward, Beach Road, Visakhapatnam.

పై నెంబరు గల దావాలో అనగా I.A.No. 845/2024 in O.S. 53/2016లో పిటిషన్ దాఖలు చేసినందున యందు విషయమైన మీకు ఆక్షేపములున్న **2024 సం॥ 9వ నెల 25వ తేదీన ఉదయం 10-30 ని॥లకు** ఖుద్దునకు గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరయి కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమైన మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

S.B.NAGAMANI
Advocate, Vizianagaram.

PUBLIC NOTICE

The general public are hereby informed that my client PETNUMATHASA SOWJANYA, D/O PETNUMATHASA RANGARAJU WITH AADHAR NO: 4813 3669 0901, AGED ABOUT 41 YEARS RESIDENT OF flat 303, Venkat enclave, bandari layout, nizampet, Ranga Reddy dist, Telangana, has entered into an agreement of sale to purchase below scheduled property

OWNERS DETAILS

SURISETTY RAMAKRISHNA, AADHAR NO. 8880 9024 5016 S/o. SURISETTY SAMBAMURTHY, residing at D.No. 3-31, UMALADA Village, Munagapaka mandal, Anakapally District.

SCHEDULED OF PROPERTY

The land situated in the schedule property measuring an extent of 2.5 cents or 0.025 acers situated in S.No.98/4, UMALADA Village, Munagapaka mandal, Anakapally district, which is acquired property through a Registered Sale Deed on 15-10-2011 and registered the same vide Document No.4449/2011 in the office Joint Sub-Registrar, Anakapalli.

My client is intending to obtain sale deed from above owner by paying balance sales consideration. In case anybody has got any objection to the above sale transaction or any claim of whatever nature over the above mentioned flat They may contact me with their objection or claims if any with supporting documents within seven days from the date of publication of this notice, otherwise my client will proceed with the sale transaction treating said flat as free from third party claims, any objection or claims made thereafter shall not be binding on my client.

Sd/- **BHASKAR RAO PILLA,**
Advocate, Dno.39-10-47, Murali Nagar,
Visakhapatnam - 530007,
Cell: +91 9398454207

మూలకణ దాతలుగా మారాలి

గీతం వర్సిటీ అధ్యక్షుడు, విశాఖ ఎంపీ శ్రీభరత్

ప్రజాశక్తి -మధురవాడ :బ్లడ్ కేన్సర్, రక్తహీనత వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న వారికి కొత్త జీవితం ఇవ్వడానికి, ప్రాణదాతలుగా మారడానికి ఆరోగ్యకరమైన వ్యక్తులు స్టెమ్‌సెల్ (మూలకణం) దాతలుగా ముందుకు రావాలని విశాఖ ఎంపీ ఎమ్.శ్రీభరత్ పిలుపునిచ్చారు. బుధవారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్)లో దేశంలో స్టెమ్‌సెల్ దాతల వివరాలను నమోదు చేసే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ 'ధాత్రి బ్లడ్ స్టెమ్‌సెల్ డోనర్స్ రిజిస్ట్రీ' నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ,. ఆపదలో ఉన్నవారిని ఆదుకుని, ప్రాణం పోసే అరుదైన అవకాశం వదులుకోవద్దని కోరారు. స్టెమ్‌సెల్ అవసరం ఉన్న వారి సంఖ్య కంటే దాతల సంఖ్య దేశంలో అతి తక్కువగా ఉండటం విచారకరమన్నారు. గీతం విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దాతలుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ధాత్రి సంస్థ ద్వారా స్టెమ్‌సెల్ దాతగా మారుతూ, తన వివరాలను నమోదు చేయించుకున్నారు. న్యూఢిల్లీకి చెందిన అర్పిత్‌జైన్ అనే యువకుడికి బ్లడ్ స్టెమ్‌సెల్ దానం చేసి ప్రాణాలు నిలిపిన విశాఖ యువకుడు గణపతిరావును అభినందించి జ్ఞాపికను అందజేశారు.

ధాత్రి సంస్థ దక్షిణ భారత విభాగం అధిపతి అభయ్ శ్యామ్‌జాన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 33 మిలియన్ల మంది స్టెమ్ సెల్ దాతలు ఉండగా, దేశంలో కేవలం 6 లక్షల మంది దాతలు మాత్రమే ఉన్నారన్నారు. 2007లో ప్రారంభమైన తమ సంస్థలో ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల నుంచి 5.6 లక్షల మంది, విశాఖ నుంచి 500 వందల మంది స్టెమ్‌సెల్ దాతలుగా పేర్లు నమోదుచేయించుకున్నారని తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు ఎవరైనా దాతలుగా మారవచ్చునని వెల్లడించారు. విశాఖకు చెందిన ప్రముఖ జాతీయ క్రికెట్ క్రీడాకారుడు కె.ఎస్.భరత్ ధాత్రి సంస్థ సేవా భావాన్ని కొనియాడారు. సంస్థ దాతలలో ఒకడిగా ఉంటానని ముందుకు వచ్చారు. జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, జిమ్సర్ డిన్ డాక్టర్ ఎస్.పి.రావు, ధాత్రి సంస్థ ప్రతినిధులు రాణా పాల్గొన్నారు.

స్టెమ్‌సెల్ దాత గణపతిరావును అభినందిస్తున్న ఎంపీ శ్రీభరత్

ఈదురుగాలులతో భారీ వర్షం

హడలెత్తించిన ఉరుములు, మెరుపులు

వర్షంతో రోడ్లపైకిభారీగా చేరిన నీటితో నగర వాసుల ఇక్కట్లు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : నగరంలో బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని రకాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

సీతమ్మధార: నగరంలో బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఉదయం నుంచి ఎండ తీవ్రతతో ప్రజలు అల్లాడిపోగా, సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చి వర్షం కురిసింది. వర్షం తీవ్రతకు సత్యం జంక్షన్, బివిక కాలేజీ, సీతంపేట, సీతమ్మధార, అక్కయ్యపాలెం, మధురానగర్, శాంతిపురం తదితర ప్రధానకూడళ్లలో వర్షపునీటితో రోడ్లు చెరువులను తలపించాయి. ఈదురుగాలులు దెబ్బకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. భారీ శబ్దంతో కూడిన గర్జనలతో నగరవాసులు భీతిల్లిపోయారు.

'ఆదర్శ'లో ముగిసిన నైపుణ్య శిక్షణ

శిక్షణార్థులతో కాలేజీ కరస్పాండెంట్, ప్రిన్సిపల్

ప్రజాశక్తి-పెందుర్తి: స్థానిక ఆదర్శడిగ్రీ కాలేజీలో విద్యార్థులకు 30 రోజులపాటు నిర్వహించిన ఉద్యోగ నైపుణ్య శిక్షణ బుధవారంతో విజయవంతంగా ముగిసింది. కాలేజ్ సెక్రటరీ, కరస్పాండెంట్ టి.థియోఫిలోస్ మాట్లాడుతూ ఉద్యోగసాధనకు విద్యార్థులకు అవసరమైన నైపుణ్యశిక్షణను అందించాలనే లక్ష్యంతో ఎపిఎస్‌ఎండిసి, ఉన్నతి ఫౌండేషన్, ఇన్ఫోసిస్, బోయింగ్ ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రస్తుత పోటీ ప్రపంచంలోఉద్యోగసాధనకు అవసరమైన లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, నైతిక విలువలపై శిక్షణనిచ్చారన్నారు. ముగింపు సందర్భంగా సోషల్

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణపై స్థానిక ప్రభుత్వ డైట్‌లో ఛాత్రోపాధ్యాయులకు బుధవారం అవగాహన కల్పించారు. స్థానిక సిహెచ్‌సి ఐసిటిసి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులోకౌన్సిలర్ రావి వెంకటరాజు మాట్లాడుతూ ఎయిడ్స్ ఎలా వస్తుంది? వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు, ప్రభుత్వపరంగా అందించే వైద్యసేవలు, ఇతర ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ యు మాణిక్యంనాయుడు, అధ్యాపకులు ఎల్.సుధాకర్, జి రవి, సోమయాజులు, త్రినాధరావు ,హరిణి, మహాలక్ష్మి, నీలిమ, యువ క్లినిక్ కౌన్సిలర్ సత్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ మీనాక్షి పాల్గొన్నారు

అవగాహన కల్పిస్తున్న ఐసిటిసి కౌన్సిలర్ వెంకటరాజు

రోడ్ల విస్తరణకు సహకరించండి

ప్రజాశక్తి -భీమునిపట్నం: ప్రధాన రోడ్ల విస్తరణకు స్థానిక వ్యాపారులంతా సహకరించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో వ్యాపారులతో సమావేశంలో మాట్లాడుతూ, రహదారుల విస్తరణతో ట్రాఫిక్ సమస్యలకు విముక్తితోపాటు పట్టణాభివృద్ధికి దోహద పడుతుందన్నారు. భవిష్యత్‌లో విస్తృత ప్రయోజనాల దృష్ట్యా, ప్రస్తుతం ఎదురయ్యే తాత్కాలిక ఇబ్బందులను పక్కనబెట్టి రోడ్ల విస్తరణకు సహకరించాలని కోరారు. బీచ్ రోడ్డు, గంట స్తంభం మెయిన్ రోడ్డు, లక్ష్మీ నరసింహస్వామి ఆలయం రోడ్డు విస్తరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు ప్రస్తుతం ఆయా రోడ్ల వెడల్పు ఎంత? విస్తరణ వల్ల ఎంత మంది ఇల్లు, దుకాణాలు కోల్పోతారు? తదితర వివరాలతో నివేదిక ఇవ్వాలని జివిఎంసి జోనల్ కమిషనర్ కె కనకమహాలక్ష్మిని ఆదేశించారు. రోడ్ల విస్తరణతో ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు

జిఒ117 రద్దుకు ఉపాధ్యాయుల నిరసన

నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- తగరపువలస: మున్సిపల్, పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జిఒలు 117, 84 జిఒలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి పరిధిలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు.ఎపి మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జివిఎంసి ప్రాథమిక, ఉన్నత, విల్లాన్‌పేట, సంగివలస కాలనీ పాఠశాలల వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎపి, ఎంటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ అమర్నాథ్, భీమిలి పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి దుర్గాప్రసాద్, వై ప్రతాప్‌సింగ్, కోశాధికారి కె లీలామణి, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె ఇందిర పాల్గొన్నారు

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించొద్దు

ప్రజాశక్తి- పెందుర్తి : ఫుట్‌పాత్‌లపైకి చొచ్చుకొచ్చి వ్యాపారాలను నిర్వహించడం ద్వారా ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించొద్దని జివిఎంసి టిపిఎస్ తేజేశ్వరరావు కోరారు. బుధవారం వేపగుంటలోని జివిఎంసి జోనల్ కార్యాలయంలో తోపుడుబండ్లు, ఫుట్‌పాత్ వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో టిపిఎస్ తేజేశ్వరరావు మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా దూరంగా దుకాణాలను వేసుకోవాలని, వాహనాలు, పాదచారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. స్మార్ట్‌సిటీగా విశాఖ రూపకల్పనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. జోన్ పరిధిలో పరిశుభ్రతకు అందరూ సహకరించాలని కోరారు.

ఫుట్‌పాత్ వ్యాపారులతో మాట్లాడుతున్న టిపిఎస్

నేరాలు ఘోరాలు

బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి -మధురవాడ : డబ్బుల కోసం బెదిరించి, దౌర్జన్యంగా వసూలు చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ రంభ శ్రీనివాసరావు తెలిపారు. వివరాలివి. ఈనెల 24న చంద్రంపాలెం భరత్‌నగర్‌కు చెందిన ఎన్.వెంకట్ రాత్రి 11 గంటల సమయంలో మందుల కోసం కారుషెడ్ కూడలికి వచ్చి తిరిగి వెళ్తుండగా, జాతర సమీపంలో బారు వద్ద బైక్‌పై వచ్చిన మధురవాడ ప్రాంతానికి చెందిన చుట్టాల చంద్రశేఖర్, ఎస్ సురేష్, పి.కృపానిధి అనే ముగ్గురు వ్యక్తులు వెంకట్‌ను డబ్బులు కావాలని బెదిరించడంతోపాటు ఫోన్‌పే ద్వారా తమ నెంబర్లకు జమ చేయించుకున్నారు. మళ్లీ డబ్బులు కావాలని బెదిరించగా, అక్కడి నుంచి పారిపోయిన వెంకట్, మరుసటి రోజున పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, ఫోన్‌పే నెంబరు ఆధారంగా ముగ్గురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి కొంత నగదు, ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో బోల్తా : విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని ఉపమాక మీదగా రాజయ్యపేట వెళ్లే మార్గంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటనలో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయట పడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులను ఎక్కించుకొని ఆటో బయలుదేరింది. రాజయ్యపేట వెళ్లే మార్గంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ,పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పెద్ద ప్రమాదం నుండి విద్యార్థులు బయట పడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నేత్రదానంపై రేడియో ప్రసంగం

నేడు ఉదయం 7.15 గంటలకు ప్రసారం

డాక్టర్ మోహనప్రీతితో కార్యక్రమం నిర్వహిస్తున్న ఆకాశవాణి ప్రతినిధి

ప్రజాశక్తి- సీతమ్మధార: నేత్రదానం ఆవశ్యకత, ప్రజల్లో అవగాహనకు ఆల్‌ఇండియా రేడియో (ఆకాశవాణి)లో ప్రభుత్వ ప్రాంతీయ నేత్రవైద్యశాల కార్నియా కన్సల్టెంట్ డాక్టర్ మోహనప్రీతి ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడారు. బుధవారం 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆకాశవాణి ప్రతినిధి దిలీప్ పాల్గొని, సామాన్య ప్రజలకు నుంచి వచ్చే అనేక సందేహాలను డాక్టర్ మోహనప్రీతి ద్వారా శ్రోతకు అర్థమయ్యేలా సమాధానాలను చెప్పి, వివరించారు. ఈసందర్భంగా నేత్రదానం అంటే ఏమిటి? ఎవరికి, ఎవరెవరు నేత్రదానం చేయొచ్చు, ఎలా,ఎప్పుడు చెయ్యాలనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం రేడియోలో శుక్రవారం ఉదయం 7:15 గంటలకు ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమంలో భాగంగా ప్రసారమౌతుందని, శ్రోతలందరూ విని, నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

నేత్రదానంపై కరపత్రాల ప్రచారం

ప్రజాశక్తి- సీతమ్మధార: 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వి.మీనాక్షి ఆధ్వర్యంలో బుధవారం ద్వారక బస్‌స్టాండ్‌లో ప్రయాణికులకు నేత్రదానంపై అవగాహన పెంచేలా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. నేత్రదానం ఎవరు, ఎవరికి, ఎలా చేయాలనే అంశాలపై ప్రయాణికులకు వివరిస్తూ వారి సందేహాలను ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఐ డొనేషన్ కౌన్సిలర్లు పూర్ణిమ, సుజాత, తదితరులు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి 'అభయ ఘోష' ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరిస్తున్న కెజిహెచ్ రేడియాలజీ హెచ్ఒడి డాక్టర్ బుజ్జిబాబు

ప్రజాశక్తి- విశాఖపట్నం : మహిళా వైద్యులు భద్రత తదితర అంశాలతో ప్రజాశక్తి 'అభయఘోష' పేరుతో ప్రచురించిన ప్రత్యేక సంచికను బుధవారం కెజిహెచ్‌లో ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ బుజ్జిబాబు, ఇన్‌ఛార్జి డాక్టర్ స్వర్ణ, జూనియర్ వైద్యులు, నర్సులు, కేన్సర్, మెడికల్, ఫార్మశీ విభాగం ఇన్‌ఛార్జిలు వనజాక్షి, రితిక్, దుర్గాదేవి, మానస, చాందిని, సతీష్, పూజిత తదితరులు పాల్గొని, అభయ ఘోష ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా రేడియాలజీ హెచ్ఒడి డాక్టర్ బుజ్జిబాబు మాట్లాడుతూ,. రేయింబవళ్ళు రోగులకు వైద్యసేవలు అందించే వైద్యులకు పనిప్రదేశంలో, ఆసుపత్రిలో రక్షణ కరువైతే అంతకన్నా దారుణం మరొకటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులతో పాటు ఇతర శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. వైద్యులు, సిబ్బందికి పటిష్టమైన రక్షణ కల్పించాలని కోరారు. వీరిజోలికి వెళితే కఠినశిక్షలకు గురికాక తప్పదనే హెచ్చరికలు, అవగాహన అందరిలోనూ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో మహిళావైద్యులు విధుల్లో ఉన్నప్పుడు ఆసుపత్రికి వచ్చిపోయే వారిపై పటిష్టమైన రక్షణ, సిసి కెమెరాల నిఘా పెట్టాలని కోరారు. వైద్యులు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి తగు చర్యలు తీసుకునేలా వ్యవస్థలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య ప్రదాతలుగా నిలిచే వైద్యులు, సిబ్బంది రక్షణకు ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

కెజిహెచ్ మెడికల్ ఫార్మశీ విభాగంలో ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

గాజువాక ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న, శ్రావణి షిప్పింగ్స్అధినేత సాంబశివరావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి -గాజువాక : ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ గాజువాక ప్రత్యేక సంచికను ప్రముఖ పారిశ్రామికవేత్త, శ్రావణి షిప్పింగ్స్ అధినేత ఎ.సాంబశివరావు బుధవారం ఆవిష్కరించారు. గాజువాకలోని తన కార్యాలయంలో నిర్వహించిన ఆవిష్కరణ కార్యక్రమంలో సాంబశివరావు మాట్లాడుతూ, ప్రజాశక్తి 44 వసంతాలు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో ప్రజాశక్తి పత్రికను నిత్యం చదివేవాడినని తెలిపారు. సామాన్య ప్రజల పక్షాన నిలిచే ప్రజాశక్తి మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం వెంకటేశ్వరరావు, స్థానిక విలేకరి రమణతోపాటు శ్రావణి షిప్పింగ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కు పూర్వ వైభవానికి సమిష్టి కృషి

కార్మిక సంఘాల ప్రతినిధులతో సిఎండి అతుల్‌భట్

సమావేశంలో మాట్లాడుతున్న స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

ప్రజాశక్తి -ఉక్కునగరం : విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను బలోపేతం చేసి, పూర్వ వైభవం తెచ్చేందుకు సమిష్టిగా కృషి చేద్దామని ఉక్కు సిఎండి అతుల్‌భట్ పిలుపునిచ్చారు బుధవారం స్టీల్‌ప్లాంట్ ప్రధాన సమావేశ మందిరంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు, ఉత్పత్తికి అవరోధాలపై కార్మిక సంఘాల నేతలకు వివరించారు. స్టీల్ ప్లాంట్ ఉత్పత్తిని పెంచి, పూర్వ వైభవాన్ని తేవడానికి యాజమాన్యంతో పాటు కార్మికులు, కార్మికసంఘాలు, ఎగ్జిక్యూటివ్‌లు కలిసికట్టుగాకృషిచేయాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి ప్రణాళికతో కూడిన ప్రయత్నాలను ముమ్మరం చేయాలని కోరారు. సమావేశంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో పాటు డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఏ కె బాఘ్చి, అదనపు ఛార్జ్ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎస్.సి. పాండే, డైరెక్టర్ (పర్సనల్), సిహెచ్‌యస్ఆర్‌విజికె గణేష్, డైరెక్టర్ (ఫైనాన్స్), జివిఎన్. ప్రసాద్, డైరెక్టర్ (కమర్షియల్), సిజిఎంలు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు

నైపుణ్య కోర్సుల్లో ముగిసిన శిక్షణ

సర్టిఫికెట్లు అందుకున్న శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో బ్యూటీ థెరఫిస్ట్, షూయింగ్ మిషన్ ఆపరేటర్ టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బుధవారం కళాశాలలో సర్టిఫికెట్లు అందజేశారు. పిఎం కౌశల్ వికాస్ యోజనలో భాగంగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పలు కోర్సులో శిక్షణ ముగించుకున్న అభ్యర్థులకుకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్ గౌరి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి అన్నపూర్ణ, ట్రైనర్ ముంతాజ్ పాల్గొన్నారు

సేవా కార్యక్రమాలతో పవన్ జన్మదిన వేడుకలు

మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రజాశక్తి-సీతమ్మధార : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను ఈనెల 30 నుంచి వచ్చేనెల 2 వరకు నగరంలో సేవా కార్యక్రమాలతో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 30న కాలుష్యనివారణ, పర్యావరణ పరిరక్షణకు నగరమంతటా ఐదువేల మొక్కలు నాటడం, 31న ఆర్‌కె.బీచ్‌లో పరిశుభ్రతా కార్యక్రమం, 1న ఉదయం 7గంటల నుంచి రాత్రి 8గంటల వరకు రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం, ఇతర పార్టీల నుంచి జనసేనలో పెద్దఎత్తున చేరికలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇక 2న పవన్ కల్యాణ్ పుట్టిన రోజున నగర పరిధిలోని 98 వార్డుల్లో బర్త్‌డే కేకు కటింగ్, వస్త్రదానం, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను వపన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జనసేనతోపాటు కూటమి పార్టీల శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల వైసిపి రాక్షసపాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిందని, దాన్ని పండుగలా జరుపుకోవాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో తూర్పు, ఉత్తర, దక్షిణ, పశ్చిమ నియోజక వర్గ జనసేన ఇన్‌ఛార్జిలు బొలిశెట్టి సత్యనారా యణ, పసుపులేటి ఉషశ్రీ, శివప్రసాద్‌రెడ్డి, అంగా ప్రశాంతి, మాజీ కార్పొరేటర్ సూర్య నారాయణ పాల్గొన్నారు.

లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక: విశాఖలో రాష్ట్ర ఐటి, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం పాత గాజువాక టిడిపి కార్యాలయం ఆవరణలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో పల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మంత్రి హోదాలో విశాఖకు వచ్చే లోకేష్‌కు ఘనస్వాగతం పలికేందుకు కూటమి పార్టీల కేడర్ పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళు తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్, బొడ్డు నరసింహ పాత్రుడు, మొల్లి ముత్యాల నాయుడు, రాజాన రామారావు, పులి రమణారెడ్డి, పప్పు శంకరరావు, పాల్తేటి పెంటారావు, గొర్లె వెంకునాయుడు, శివప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శారదా పీఠానికి కేటాయించిన భూమిని వెనక్కు తీసుకోవాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పేదలకు సెంటుభూమి ఇవ్వడానికి మీనమేషాలు లెక్కించిన గత వైసిపి ప్రభుత్వం భీమిలి కొండపై 15 ఎకరాల విలువైన భూమిని శారదాపీఠానికి కేటాయించిందని, దాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి వి రామ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైసిపి అగ్ర నేతలు, ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జిలుగా చెలామణి అయిన ప్రముఖులు విశాఖ, భీమిలి తీరంలో విలువైన భూములను కాజేశారని ఆరోపించారు.

భూఆక్రమణలు, దందాలపై విశాఖ పర్యటనకు వస్తున్న టిడిపి యువనేత, రాష్ట్రమంత్రి నారా లోకేష్ దృష్టి పెట్టాలని సూచించారు. ఎయు ప్రతిష్టను మసకబార్చేలా పూర్వ విసి ప్రసాదరెడ్డి హయాంలో తీసుకున్న అన్ని నిర్ణయాలపై మంత్రి లోకేష్ పున:సమీక్షించి, ఆంధ్రా యూనివర్సిటీ గౌరవాన్ని నిలిపే తగు చర్యలు చేపట్టాలని కోరారు.సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, ఎం సంజీవ్‌కుమార్, డాక్టర్ పప్పూర్ నికుంజ్, జి పోలిరాజు, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు

వేతన బకాయి చెల్లించాలని ధర్నా

డిఆర్ఎం కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నఒబిహెచ్ఎస్ కార్మికులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : రైల్వే ఒబిహెచ్ఎస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గతేడాది సౌముక్ కాంట్రాక్టర్ బకాయిపడిననాలుగు నెలల వేతనాన్ని తక్షణమే చెల్లించాలని కోరుతూ డిఆర్ఎం కార్యాలయం వద్ద రైల్వే కార్మికుల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, సౌముక్ యాజమాన్యం కార్మికులకు రావాల్సిన వేతనాలు ఎగ్గొట్టినా, రైల్వే అధికారులు తమకేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. నాలుగు నెలల బకాయి కోసం కొన్నాళ్లుగా మొర పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.రైల్వేలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి, రైల్వేశాఖాపరంగా పనులు చేపట్టడం, కార్మికులకు వేతనాల చెల్లింపు ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. రైల్వేలో కాంట్రాక్టు కార్మికుల భద్రతకు చట్టం చేయాలని, దోపిడీ వ్యవస్థ పోయేంతవరకు పోరాటం చేస్తామన్నారు. సౌముక్ యాజమాన్యం నాలుగు నెలల వేతన బకాయి చెల్లించకుంటే విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రైల్వే కార్మికులు సిహెచ్ హరి, టి రాము, టి లక్ష్మణ్, పి ప్రసాద్, ఎ.అప్పారావు, పి శ్రీను, ఈ రమణ, బి ఆనంద్, రామచంద్ సాహూ పాల్గొన్నారు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఆనందపురం: పరదేశి పాలెం 33/11 కెవి సబ్‌స్టేషన్ 11 కెవి బోయపాలెం, 11 కెవి కేకె.పాలెం ఫీడర్ల పరిధిలోని విద్యుత్ లైన్ల నిర్వహణ, మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బోయపాలెం, గంభీరం, కొత్త కల్లివానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్స్ విభాగం ఎఇఇ సురేష్ కుమార్ తెలిపారు

వినాయక ఉత్సవాలకు పందిరిరాట

ప్రజాశక్తి - కరాస: జివిఎంసి 52వ వార్డు శాంతినగర్‌లో స్థానిక యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలకు బుధవారం పందిరి రాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వచ్చేనెల 7 నుంచి 21రోజులపాటు నిర్వహించనున్న గణేషుని వేడుకలకు ఈ ఏడాది 15 అడుగుల భారీ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు శాంతినగర్ యువజన విభాగం అధ్యక్షుడు జియ్యాని విజయ్‌కుమార్ తెలిపారు.

ఫార్మా ప్రమాదాలపై సిఐటియు నిరసన

ప్రజాశక్తి -రాంబిల్లి

ఎస్ఇజెడ్, ఫార్మా కంపెనీల్లో జరుగుతున్న ప్రమాదాలపై సిఐటియు ఆధ్వర్యాన స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు మాట్లాడుతూ ఎస్ఈజెడ్ పరిశ్రమల్లోని కార్మికులకు రక్షణ కల్పించాలని, ఫార్మా కంపెనీల్లో సేఫ్టీ ఆడిట్ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో ప్రభుత్వం ఎస్ఇజెడ్‌లకు 2019 సంవత్సరంలో జీవో 62ను రద్దు చేయాలని కోరారు. పరిశ్రమల్లో ప్రమాదాలకు యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి ఎప్పటికప్పుడు సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ప్రమాదాలను నివారించాలని, యాజమాన్యాలకు కొమ్ముకాయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. సర్వసంపదకు సృష్టికర్తలైన కార్మికుల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కర్రి శ్రీను, సిహెచ్ రామకృష్ణ, పోతు శ్రీను, బాబూరావు, అప్పారావు, కార్మికులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న కార్మికులు

పరిహారం అందజేస్తున్న సిఐటియు నాయకులు

బాధితుని కుటుంబానికి పరిహారం అందజేత

ప్రజాశక్తి-కె.కోటపాడు

విశాఖపట్నం శ్రావణి షిప్పింగ్ కంపెనీలో పని చేస్తున్న కింతాడ కృష్ణ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కంపెనీ యాజమాన్యం అందించిన పరిహారాన్ని బుధవారం అందజేశారు. మండలంలోని సూరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కింతాడ కృష్ణ శ్రావణి షిప్పింగ్‌లో లారీ క్లినర్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో ఉన్న కృష్ణను ఇటీవల కేఆర్ సంస్థకు చెందిన వేరొక లారీ ఢీ కొట్టడంతో ఆయన మృతి చెందాడు. వారి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయుష్మాన్ ఆసుపత్రి వద్ద సిఐటియు నాయకులు, బాధిత కుటుంబం ఆందోళన చేయడంతో శ్రావణి షిప్పింగ్ యాజమాన్యం స్పందించి పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. ఇందులో భాగంగా రూ.5 లక్షల నగదుతో పాటు మరో రూ.4 లక్షలు చెక్కు మొత్తం రూ.9 లక్షలు పరిహారం అందించింది. ఈ మేరకు సిఐటియు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము ఆధ్వర్యాన బుధవారం కృష్ణ కుటుంబానికి నగదు, చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆర్థిక సాయంతో పాటు కృష్ణ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి శ్రావణి షిప్పింగ్ యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. కేఆర్ సంస్థ యాజమాన్యం ద్వారా వచ్చే ఇన్సూరెన్స్‌ను కూడా అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సుబ్బారావు, మరడాన రవి, బుజ్జి, కింతాడ సతీష్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నేతలు

మాదక ద్రవ్యాలను నిర్మూలించాలి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - యలమంచిలి

డ్రగ్స్, మాదక ద్రవ్యాలను అరికట్టాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఆధ్వర్యాన బుధవారం విద్యార్థులు యలమంచిలిలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డులో తులసీ చిత్రమందిర్ జంక్షన్ నుండి బస్టాండ్, వైఎస్ఆర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం రమణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శివాజీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడి విద్యార్థులు నిండు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. వీటి మూలంగా దొంగతనాలు, దోపిడీలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ భూతం పట్టణాల నుంచి పల్లెలకు కూడా వ్యాపిస్తోందని అభిప్రాయపడ్డారు. వాటిని అరకట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ, కేశవ, శ్రీను, మణికంఠ, కృపా, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల సరిహద్దుల పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని పైడివాడ అగ్రహారం, ఎరుకునాయుడుపాలెం రెవెన్యూ సరిహద్దులను గుర్తించేందుకు మండల సర్వేయర్ కే శ్రీనివాసరావు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైడివాడ అగ్రహారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1లో ఎన్టీఆర్ కాలనీ ఉన్నట్లు, ఎరుకునాయుడుపాలెం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 80లో ప్రైవేట్ జిరాయితీ భూమి లేఅవుట్ ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. జిరాయితీ భూమి లేఅవుట్ యజమాని సరిహద్దులు గుర్తించాలని తమకు ఫిర్యాదు చేయడంతో స్థల పరిశీలన చేసినట్లుగా వెల్లడించారు. ఈ సరిహద్దులు గుర్తించేందుకు ఇరు గ్రామాల సర్పంచులు, పెద్దలు హాజరు కావలసి ఉందని పేర్కొన్నారు. వీరి వెంట అనకపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రి నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

గ్రామాల సరిహద్దులను పరిశీలిస్తున్న మండల సర్వేయర్ తదితరులు

ఆన్‌లైన్ క్విజ్ పోటీలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారని, అనకాపల్లి జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులందరూ ఈ పోటీలకు ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక కళాశాల నుండి ఎంతమంది విద్యార్థులైనా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ముందుగా కళాశాల పేరు https://www.rbi90quiz.in నందు రిజిస్టర్ కాబడినది, లేనిది చూసుకోవాలని, లేని యెడల రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒక టీమ్‌గా ఏర్పడి క్విజ్ పోటీలలో రిజిస్టర్ చేసుకోవాలని, టీమ్ నందు కనీసం ఇద్దరు విద్యార్థులు ఉండేలా చూసుకోవాలని కోరారు. స్టేట్ రౌండ్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.2 లక్షలు, రూ.1,50,000, లక్ష రూపాయలుగా ఉంటాయని పేర్కొన్నారు. జోనల్ రౌండ్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.5 లక్షలు, రూ.4లక్షలు, రూ.3 ఉంటాయని చెప్పారు. జాతీయ స్థాయి ఫైనల్ రౌండ్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.10 లక్షలు, రూ.8 లక్షలు, రూ.6 లక్షలు ఉంటాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ దరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ అవకాశాన్ని డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు వినియోగించు కోవాలని కోరారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, లీడ్ బ్యాంకు మేనేజర్

అలంకారప్రాయంగా సోలార్ ఎనర్జీ

- బిసి హాస్టల్‌లో మూలకు చేరిన వైనం
- వర్షం వస్తే కారిపోతున్న వసతి గదులు

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండల కేంద్రం కె.కోటపాడు ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన సోలార్ ఎనర్జీ సిస్టమ్ అలంకారప్రాయంగా ఉంది. సోలార్ ఎనర్జీ పని చేయకపోవడంతో సోలార్ లైట్లు అలంకారానికే పరిమితమయ్యాయి. విద్యుత్ సౌకర్యం లేనప్పుడు వసతి గృహం విద్యార్థుల చదువులకు ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం 2020 సంవత్సరంలో సోలార్ ఎనర్జీ సిస్టమ్, లైట్లు ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించిన సోలార్ ప్లేట్లను ఇతర పరికరాలను బిగించారు. బిగించిన కొన్నాళ్లకే అవి మూలకు చేరాయి. దీనిపై ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసినా ఎటువంటి స్పందన కాన రాలేదని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సూరిశెట్టి నాగభూషణం తెలిపారు. 3 నుండి 10వ తర్గాత వరకు 32 మంది విద్యార్థులు ప్రస్తుతం ఈ హాస్టల్లో వసతి పొందుతూ చదువుకుంటున్నారు. విద్యార్థులు ఉండే హాస్టల్ గదులు వర్షం వస్తే కారిపోతున్నాయి. దింతో పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హాస్టల్ పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని, సోలార్ లైట్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న సోలార్ ఎనర్జీ సిస్టమ్

30న ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని పూడిమడకలో రూ.383 కోట్ల వ్యయంతో నిర్మించి తలపెట్టిన ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులకు శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుగుతుందని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవితేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శంకుస్థాపన వేదిక అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

మిడ్డేమీల్స్‌ను పరిశీలించిన ఎంఇఒ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

మండలంలోని తురకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని మండల విద్యాశాఖ అధికారి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తయారు చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. భోజనం రుచి చూశారు. మెనూను అమలు చేయకపోతే చర్యలు వుంటాయని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం రవీంద్రబాబు, ఉపాధ్యాయులు టీవీ రమణ, ఎంవి సూరేష్ పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్‌ను పరిశీలిస్తున్న ఎంఇఒ కాశీ విశ్వేశ్వరరావు

ఆర్థిక సాయం అందిస్తున్న జనసేన నాయకులు

మృతుని కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని మారేపల్లి పంచాయతీకి చెందిన అల్లు అప్పారావు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సాయం అందించింది. ఈ మేరకు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాయపరెడ్డి కృష్ణ, మండల అధ్యక్షులు గొర్రిపోటు రామ్మూర్తినాయుడు, నాయకులు సమకూర్చిన రూ.20 వేలు నగదును మారేపల్లి గ్రామ జనసేన మహిళా నాయకులు అవుగడ్డ సత్యవేణి చేతులు మీదుగా బుధవారం అప్పారావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు కుంచా అంజిబాబు, యాళ్ళ ప్రసాద్, రాయపురెడ్డి మోహన్, కె.ఆనంద్, అల్లు రామారావు, అర్జున్, రమణమ్మ, అప్పలనాయుడు, ఈర్ల రాము, కె చిన్నమ్మలు, మంగ, ఎ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు

మట్టి దిబ్బలను తొలగిస్తున్న దృశ్యం

రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టిదిబ్బల తొలగింపు

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి మండలం తుమ్మపాల మేజర్ పంచాయతీ పరిధిలోని వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన మట్టి దెబ్బలను జెసిబి సహాయంతో మంగళవారం తొలగించారు. సర్పంచు తట్ట పెంటయ్య నాయుడు ఆదేశాల మేరకు పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ఈశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామంలోని గవరపేట సచివాలయం సమీపంలోనూ, మిగిలిన వీధుల్లోనూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న మట్టి దిబ్బలను, తుప్పలను తొలగించారు. గ్రామస్తులు సహకరించి రోడ్డుకు ఇరువైపులా మట్టి దిబ్బలు వేయకుండా సహకరించాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో బుధవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిడిఒ సబ్బి అప్పలరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలిడ్ వెస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను పూర్తిస్థాయిలో నిర్వహించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సెప్టెంబర్ ఒకటో తేదీన పింఛన్లను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. పంచాయతీ కార్యాలయాల్లో ఈ సర్వీసు సంబంధించిన సొమ్మును ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం సంబంధించిన అన్ని విషయాల పట్ల తగు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయాల డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ అప్పలరాజు

ఇసుక తిన్నెల తవ్వకాలతో

పూడిమడక తీరానికి పొంచి ఉన్న ప్రమాదం

- ఆందోళన చెందుతున్న మత్స్యకారులు
-నివారణ చర్యలు చేపట్టాలని వేడుకోలు

ప్రజాశక్తి అచ్యుతాపురం

మండలంలోని పూడిమడక సముద్రతీరంలో ఇసుక తిన్నెలు తవ్వకాలు చేయడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానిక మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇసుక తిన్నెలు తవ్వేయడం వల్ల సముద్రం పొంగినట్లయితే ఒకసారిగా గ్రామం మీదకి వహించే అవకాశాలు ఉన్నాయని పూడిమడక గ్రామస్తులు భయపడుతున్నారు. ఇప్పటికే ఉప్పుటేరు వలన సముద్రం పొంగినప్పుడు గ్రామంపైకి సముద్రం నీరు వచ్చేస్తుంది. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ జెట్టి నిర్మాణం పేరుతో అక్రమంగా లైట్ హౌస్ సమీపాన ఇసుక తిన్నెల వలయాన్ని తొలగించారు. జెట్టి నిర్మాణం ప్రదేశం ఒక దగ్గర అయితే ఆ పేరుతో ఇసుక దిబ్బలను తొలగించడం జరిగింది. విశాఖ నుండి కాకినాడ వరకు సముద్రం పొంగి ఎగిసిపడే కెరటాలతో కొన్ని గ్రామాలు ఇప్పటికే మునిగిపోయి కనుమరుగయ్యాయి. అలాంటి భయంకరమైన పరిస్థితులలో తీరం పరిస్థితి ఉండగా, అక్రమార్కులు రాత్రి వేళల్లో ఇసుక దిబ్బలను వందలాది లారీలు తరలించారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. అక్రమాలకు కారణంగా ప్రకృతి విలయం సృష్టించే ప్రమాదం పొంచి ఉందని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అత్యవసరంగా సముద్రానికి బయట ప్రపంచానికి అడ్డంగా నిర్మాణాలు చేపట్టకపోతే రానున్న రోజులలో ఎస్ఇజెడ్ పరిశ్రమలకు, పరిసర గ్రామాలకు ముప్పు తప్పదని మత్స్యకార సంఘ ప్రతినిధులు చొడిపల్లి అప్పారావు, వాసుపల్లి శ్రీనివాస్, పోలరాజు తదితరులు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఇసుక తిన్నెలు తవ్వకాలు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకుంటే రానున్న పరిణామాలు వేలాదిమంది ఎదుర్కోవాల్సి వస్తుందని వారు చెబుతున్నారు.

ఇసుక తిన్నెలను తవ్వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మత్స్యకార నాయకులు

మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలి

ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

ప్రజాశక్తి- అచ్యుతాపురం

మానవతా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వైద్యులకు పిలుపునిచ్చారు. అచ్యుతాపురం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆర్ఐఎస్ఈ ఆసుపత్రిని బుధవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వేలాదిమంది కార్మికులు స్థానిక పరిశ్రమలలో పనిచేస్తున్నారని, స్థానిక ప్రజలు మెరుగైన వైద్యం కోసం అనకాపల్లి, గాజువాక, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఆధునాతన పరికరాలతో అత్యున్నతమైన ప్రమాణాలతో అచ్యుతాపురంలో ఆసుపత్రి ఏర్పాటు ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బి రామదాసు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు జనపరెడ్డి నరసింహారావు, ద్వారపురెడ్డి బాబ్జి, ఆడారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని అసకపల్లి రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 162/ 21, 22, 23లలో పైడయ్యబంద చెరువు గర్భంలో చేసి ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆ గ్రామ సర్పంచ్ కర్రి నర్సింగరావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. పైడయ్యబంద చెరువు గర్భంలోని సుమారు 50 సెంట్లు ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన చింతల త్రినాథ్ ఆక్రమణ చేసి, షెడ్ నిర్మాణం చేసి కల్లం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. దీంతో ఈ చెరువు ఆయకట్టుకు పొలాలకు సాగునీరు వెళ్లకుండా రైతులకు ఇబ్బంది ఏర్పడిందని, తక్షణమే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించి ఈ విషయమై తక్షణమే చర్యలు తీసుకొని దర్యాప్తు చేసి ఆక్రమణలను తొలగించాలని కోరారు. అలాగే చింతల త్రినాథ్ తన జిరాయితీ భూమిలోని బోరు బావి నుండి నీటి తరలింపునకు రోడ్డుపైన పైపులు వేయడంతో రోడ్డు ఛిద్రమై పలు ప్రమాదాలకు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీనిపైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

మాజీ ఎంపిపికి టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి-దేవరాపల్లి

మాజీ ఎంపీపీ, టిడిపి సీనియర్ నాయకులు రావాడా సింహాద్రినాయుడుని మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో దేవరాపల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వై.కరుణాకరరావు, గాలి రవికుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీని పరామర్శించిన వారిలో దేవరాపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్లె దేముళ్ళు, గంగవంశం సత్తిబాబు, కొరుపోలు చంద్రరావు, రొంగలి గోవిందమ్మ, బాబ్జి, దుక్క సత్తిబాబు తదితరులు ఉన్నారు.

విహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి -అనకాపల్లి

వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం సమితి జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అనకాపల్లి ఉడ్‌పేటలో గల విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కరెట్ల కోటేశ్వరరావు, ఆడారి తులసి, అప్పికొండ శివ, మాలపల్లి గణేష్, కరణం శివ, భానోద్,దిలీప్, మల్ల వెంకట్, కాండ్రేగుల సూకఅప్పారావు, చెట్టుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని తిమిరం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గట్రెడ్డి రాము ఆ సంఘం జెండాను ఆవిష్కరణ చేసి, కట్ చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు నాగిరెడ్డి చిన్నమనాయుడు, ఎం శివ, కె.సన్నిబాబు, లెక్కల గోవింద తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై నిరాహార దీక్ష

ప్రజాశక్తి -అనకాపల్లి

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఈనెల 27 నుంచి 29 వరకు రిలే నిరాహార దీక్షలకు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై సర్వే చేసి గుర్తించామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో చేసిన సర్వేలో హాస్టళ్లు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని గుర్తించినట్లు చెప్పారు. హాస్టల్ భవనాలు శిధిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపోతూ వర్షానికి కారిపోతుండడంతో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి హాస్టళ్లను తక్షణమే పునర్నిర్మించాలన్నారు. అద్దె భవనంలో ఉన్న హాస్టళ్లలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, గదులు లేక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, వాటికి సొంతభవనాలు నిర్మించాలని కోరారు. గిరిజన వసతి గృహాలలో వర్కర్ల పోస్టులు భర్తీ చెయ్యకపోవడంతో, విద్యార్థుల మెస్ ఛార్జీల నుంచి వర్కర్లకు జీతాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జెస్ పెంచాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జి మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయాలని, అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళా వసతి గృహాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జగదీష్, సింహాద్రి, సతీష్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నేతలు

పైపులైన్ గోతులతో పరేషాన్!

-అధ్వానంగా మారిన రోడ్లతో జనం ఇబ్బందులు-అరకొరగా పూడ్చి వదిలేయడంతో రాకపోకలకు ఇక్కట్లు
-నిర్లక్ష్యంతో పట్టించుకోని కాంట్రాక్టర్, అధికారులు- ఇదీ జల జీవన్ మిషన్ పనుల్లో దుస్థితి

ప్రజాశక్తి - మాడుగుల: జల జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయిల ఏర్పాటుకు చేపడుతున్న పైపులైన్ల పనుల్లో నిర్లక్ష్యం కారణంగా మాడుగుల పంచాయతీ పరిధిలోని రోడ్లన్నీ అద్వానంగా తయారయ్యాయి. జల జీవన్మిషన్ పథకంలో పైపులైన్ల ఏర్పాటుకు రోడ్లపై నాలుగు అడుగులు లోతున గోతులను తవ్వి, పైపులు వేసిన సంబంధిత కాంట్రాక్టర్, తర్వాత గోతులను సరిగా పూడ్చక పోవడంతో ఇబ్బందులు వచ్చాయని అంటున్నారు. పటిష్టంగా ఉన్న సిమెంట్ రోడ్లను సైతం డ్రిల్లింగ్ మిషన్లతో తవ్వి గోతులు చేసి, పైపులైన్లను వేసిన యంత్రాంగం తర్వాత వాటిని సరిగా పూడ్చడం, పటిష్టపరిచే చర్యలు చేపట్టక పోవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోతులు, బాటలమయంగా మారడంతోపాటు బురదపేరుకు పోయి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. తీసిన గోతులను యథావిధిగా పూడ్చాల్సిన కాంట్రాక్టర్, ఆ పనులను పర్యవేక్షిస్తున్న సంబంధిత అధికారులు సరైన రీతిలో స్పందించక పోవడం, బాధ్యతా రాహిత్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్లనీ వర్షం పడితే బురదమయమై కనీసం నడిచి వెళ్లడానికి కూడా వీలులేని స్థితికి చేరుకున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.. అంతేకాకుండా వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి పాత బస్ కాంప్లెక్స్ నుండి తుడుము వీధి మీదుగా మాడుగుల పాడేరు ప్రధాన రహదారి వరకు రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. చిన్న చినుకు పడితే అడుగు ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితిలో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ గుంతలలో నీళ్లు చేరుకోవడం, దోమలతో అనారోగ్య పరిస్థితులకు గురి అవుతున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బురదమయంగా ఉన్న రహదారి

కమిషనర్‌ను అభినందిస్తున్న సిబ్బంది

మున్సిపల్ కమిషనర్ సురేంద్ర బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా జంపా సురేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జీవీఎంసీ కార్యాలయ సూపరిండెంటెంట్‌గా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తానని వెల్లడించారు.

ట్రిపుల్ ఐటికి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో పాములపాక జిల్లా పరిషత్తు పాఠశాలకు చెందిన పోతల కామాక్షి దేవి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైంది. ఆమెకు ఒంగోలు ట్రిపుల్ ఐటీలో సీటు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, పిడి అచ్యుతరావు సహా పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. దీంతో విద్యారిథ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అభినందిస్తున్న హెచ్ఎం

ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం

-రెండు టిప్పర్లు ,జెసిబి సీజ్ - జరిమానా విధింపు

ప్రజాశక్తి- నక్కపల్లి:ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. మండలంలోని తీర ప్రాంతాలైన డిఎల్ పురం, అమలాపురం, రాజయ్యపేట తదితర గ్రామాల నుండి ఇసుకను అడ్డు అదుపు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారు. వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ సేకరించిన జిరాయితీ భూముల్లో ఉన్న ఇసుకను, సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న ఇసుకను ఇసుక బకాసురులు వదలడం లేదు. టిప్పర్లు, ట్రాక్టర్లతో యధావిధిగా అక్రమంగా ఇసుకను దోచేస్తున్నారు. జిరాయితీ భూముల్లో ఉన్న ఇసుక, సముద్రపు ఇసుకను కలిపి అచ్యుతాపురం తదితర ప్రాంతాలకు తరలించి అక్కడ విక్రయాలు జరుపుతున్నారు.

ఏపీఐఐసీ, మైన్స్, రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వదిలేయడంతో ఇసుకను దోచుకోవడంలో ఇసుక బకాసురులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. నక్కపల్లి సిఐ కుమార స్వామి, ఎస్ఐ సన్నిబాబుల ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు నిఘా పెట్టారు. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం వేంపాడు హైవే జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను సీజ్ చేసి, ఒక్కొక్క టిప్పర్ కు 20 వేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. అయినప్పటికీ ఇసుక బకాసురుల్లో మార్పు రాలేదు. మంగళవారం రాత్రి యధావిధిగా రెండు టిప్పర్లతో ఇసుకను అక్రమంగా తరలిస్తుండటంతో డి ఎల్ పురం ప్రాంతంలో ఎస్ఐ సన్నిబాబు తన పోలీసు సిబ్బందితో కలిసి దాడులు చేసి 2 టిప్పర్లు, జెసిబి సీజ్ చేసి తహసీల్దార్ అంబేద్కర్‌కు అప్పగించారు. ఆయన సీజ్ చేసిన వాహనాలకు జరిమానా విధించారు.

ఇసుక అక్రమ రవాణా దారులకు హెచ్చరికలు జారీ చేశారు. ఇసుక, గ్రావెల్ అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా నిరంతరం నిఘా పెట్టామని సీఐ కుమారస్వామి, ఎస్ ఐ సన్నిబాబు తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిస్తే వాహనాలు సీజ్ చేసి, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తారు..

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పర్లు

నోటీస్ ఇస్తున్న కార్యదర్శి

ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై నోటీసులు

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణల పట్ల కార్యదర్శి శ్రీనివాస్ బుధవారం నోటీసులు అందజేశారు. ప్రధాన రహదారిని అనుకుని ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న పలు షాపుల తొలగింపునకు నోటీసులు అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా గెడ్డ కాలువను ఆక్రమించుకోవడం పట్ల నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చర్చి ప్రెసిడెంట్, సెక్రటరీ మృతి చెందడంతో వైస్ ప్రెసిడెంట్ టి.గిరిజల్డా అధ్యక్షతన ప్రెసిడెంట్‌గా నెల్లూరు రాజా నవీన్ కుమార్, సెక్రటరీగా పిల్లి దేవానంద్, ట్రెజరర్‌గా శ్రీనికోడమస్, సాల్మన్‌రాజ్, వైస్ ప్రెసిడెంట్‌గా నెల్లూరు వయోలాలిలియన్, సెక్రటరీగా దానం జేసుదాసు, స్త్రీ సమాజం ప్రెసిడెంట్‌గా తమలపాకుల జయమణి, యూత్ కన్వీనర్‌గా నెల్లూరు క్లారా డయానా, సండే స్కూల్ సూపరిండెంటెంట్‌గా గిరిజల్డా, 12 మంది బోర్డు మెంబర్లు ఎన్నికయ్యారు. సంఘ సభ్యులు, సిబిసిఎన్‌సి సెక్రటరీ ఏడికే.జాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ఉపమాకలో ఘనంగా ఉట్ల సంబరం

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అర్చకులు ప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యుల ఆధ్వర్యంలో ఉట్ల సంబరం వైభతవంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారిని, బుల్లి కృష్ణుడిని ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనంపై అధిష్ఠింపచేసి ఆలయ గాలిగోపురం బయట ఉన్నటువంటి ఖాళీ స్థలం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పందిరి వద్ద కు తీసుకుని వెళ్ళి ఉట్లోత్సవం నిర్వహించారు. ఉట్ల ఉత్సవం ఎంతో ఉత్సాహ భరితంగా జరిగింది, అనంతరం గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

పండుగను నిర్వహిస్తున్న భక్తులు

సన్మానిస్తున్న అధికారులు

ప్రత్యేక ఉపాధ్యాయునికి ఘన సన్మానం

ప్రజాశక్తి- కొత్తకోట:అనకాపల్లి కన్యకా పరమేశ్వరి గుడి వద్ద ఉన్న వైఎంఈఏ హాల్‌లో భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ఐఇఆర్‌పిలకు ప్రత్యేక అవసరాల పిల్లలకు డిజిటల్ టెక్నాలజీ, సహిత విద్య కార్యకలాపాలపై నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా రావికమతం భవితా కేంద్రం ఐఈఆర్‌పి (ప్రత్యేక ఉపాధ్యాయుడు) గండి జగన్నాథ నాయుడును ఘనంగా సత్కరించారు. దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య అధికారులు డాక్టర్ వైనరసింహం, డాక్టర్ ఎన్. అమ్మినాయుడు, సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం జిల్లా అధికారిని శకుంతలు జగన్నాథ నాయుడుకి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లు మహాలక్ష్మి నాయుడు, సునీల్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ అమర వీరుల త్యాగాలను వృథా కానివ్వం

-బషీరాబాగ్ అమరవీరుల సంస్మరణ సభలో వామపక్ష నాయకులు

విశాఖలో మాట్లాడుతున్న ఆర్‌కెఎస్‌వి కుమార్

ప్రజాశక్తి-అనకాపల్లి:బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాలను వృథా కానివ్వమని సిపిఎం, సిపిఐ నాయకులు ఉద్ఘాటించారు. బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం సిపిఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 ఆగస్టు 28వ తేదీన పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా బషీర్‌బాగ్‌లో నాటి చంద్రబాబు ప్రభుత్వం అతికిరాతకంగా కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి ముగ్గురు ప్రాణాలను బలిగొన్నదని తెలిపారు. ఈ పోరాట ఫలితంగానే తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచడానికి సాహసించ లేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగి గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని నివాస గృహాలకు, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని నిర్ణయించిందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా దానిని వ్యతిరేకించి, హైకోర్టులో పిటిషన్లు వేసిన తెలుగుదేశం, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఒప్పందాలను రద్దు చేయకపోగా, కేంద్ర బిజెపి ప్రభుత్వాధినేతలకు లొంగిపోయి స్మార్ట్ మీటర్ల ప్రక్రియను కొనసాగిస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరరావు, వివి. శ్రీనివాసరావు, అల్లు రాజు, నాయకులు జి.నాయనబాబు, కె.ఈశ్వరరావు, డిడి.వరలక్ష్మి, బి.ఉమామహేశ్వరరావు, కె.సుభాషిణి, బి.నూక అప్పారావు, పి.చలపతి, సిపిఐ మాజీ కౌన్సిలర్ తాకాసి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి అచ్యుతాపురంలో బుధవారం అప్పారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మళ్ళీ విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు వేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సోమునాయుడు, చిన్నారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో...

విశాఖ కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ చట్టం 2020ను తక్షణమే రద్దు చేయాలని, రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రతిపాదనను చంద్రబాబు ప్రభుత్వం విరమించుకోవాలని, విద్యుత్తును ప్రయివేటుపరం చేసే చర్యలు ఆపాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 28 విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ సందర్భంగా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బషీరాబాగ్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా 2000 ఆగస్టు 28వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో చేపట్టిన ప్రదర్శనలో జరిపిన కాల్పుల్లో మృతి చెందిన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సభ్యులు పి.మణి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె.రెహమాన్, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి వై.కొండయ్య మాట్లాడుతూ, బషీరాబాగ్ కాల్పులు జరిపి నేటికి 24 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఆ సమయంలో విశాఖపట్నం నుంచి పాల్గొన్న విద్యార్థి

పెందుర్తిలో...

గొలుగొండలో...

నాయకులు కిరణ్ చంద్ర, మల్లేశ్వరరావుకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొట్టా ఈశ్వరమ్మ, జి.అప్పలరాజు, వై.రాజు, గౌరీష్, కె.కుమారి, ఎస్.జ్యోతీశ్వరరావు, విజయ, అప్పారావు, కె.చంద్రశేఖర్, కె.నర్సింగరావు, సిపిఐ నాయకులు ఎం.మన్మధరావు, జిఎస్‌జె అచ్యుతరావు, కాసుబాబు, కాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పెందుర్తి కార్మికనగర్‌లో బషీర్‌బాగ్ విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా విద్యుత్‌పోరాటంలో పోలీసు తూటాలకు బలైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ చిత్రపటాలకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, జోన్ కార్యదర్శి బి రమణి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బషీర్‌బాగ్ ఘటనలో విశాఖకు చెందిన విద్యార్థిసంఘ నాయకులు కిరణ్ చంద్ర, మల్లేశ్వరరావులకు బుల్లెట్ గాయాలయ్యాయి. నాటినుంచి పదేళ్ల వరకు విద్యుత్‌ఛార్జిల ఊసెత్తాలంటే రాజశేఖరరెడ్డి, చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్య ప్రభుత్వాలు వెనకడుగు వేశాయన్నారు. విద్యుత్ అమరవీరుల స్ఫూరితో వాటిపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం సభ్యులు ఈశ్వరరావు, ప్రభు దేవా, మహేష్, రాజు, లక్ష్మి, ముత్యాలమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

గొలుగొండ:జిల్లాలోని వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు ఎక్కడికక్కడ ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి పిలుపునిచ్చారు. గొలుగొండలో అమర వీరులకు నివాళి అర్పించారు. ఆర్పించిన అనంతరం వారు మాట్లాడారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగి రాష్ట్రంలోని నివాస గృహాలకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. చేసారు ఈ కార్యక్రమంలో భూషణం, గంగరాజు, కన్నబాబు, లక్ష్మణ, రాంబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు, విద్యార్థినులు

హాస్టల్ వద్ద చెత్తను తొలగించాలి

-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలో ఎస్టీ-1 హాస్టల్ వద్ద పేరుకుపోయిన చెత్తను తక్షణమే ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ జీ.గీతాకృష్ణ మాట్లాడుతూ ఈ చెత్త పేరుకుపోవడంతో పలువురు విషజ్వరాల బారిన పడుతుంటే అధికారులు చూస్తూ వీక్షించడం దారుణమన్నారు. సుమారు 250 మంది విద్యార్థులు ఉండే ఈ హాస్టల్లో వద్ద చెత్త పేరుకుపోయిందన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గౌతమ్, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు భార్గవ్ పాల్గొన్నారు.

రీ సర్వే అన్యాయంపై ఆందోళన

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన రెడ్డి తాతలు ఇద్దరు కుమార్తెలు కలిసి రీ సర్వేలో జరిగిన అన్యాయంపై తహశీల్దార్ కె.వరహాలుకు తెలియజేశారు. సమస్యను పరిష్కారం చేయకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళనకు దిగారు. బాధితులు విలేకర్లతో మాట్లాడుతూ, మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన రెడ్డి తాతలుకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారన్నారు. వీరిలో పెద్ద కుమార్తె పోతల లక్ష్మి ఇటీవల జరిగిన రీ సర్వేలో వారి సాగులో ఉన్న 2.80 ఎకరాల భూమిని ఆమె పేరున పాస్ బుక్ చేయించుకుందన్నారు. ఇందుకు స్థానిక వీఆర్వో సహకరించారని రెడ్డి తాతలు ఇద్దరు కుమార్తెలు, అల్లుళు ఆరోపించారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే తాము ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దార్ కె.వరహాలు స్పందించి వచ్చే నెల 3వ తేదీన రెవెన్యూ సదస్సులో పరిష్కరిస్తామని చెప్పడంతో ఆందవోళన విరమించారు.

ఆందోళన చేస్తున్న రైతులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై 5న ధర్నా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, షిఫ్ట్ ఆపరేటర్లు, ఎటిపి ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మీటర్ రీడర్స్, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీసుతో పాటు పర్మినెంట్ యేతర కార్మికులందరి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 5న అన్ని సిఎమ్‌డి ఆఫీసుల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు. అందులో భాగంగా విశాఖలోని ఎపి ఈపిడిసిఎల్ సిఎండి ఆఫీసు వద్ద చేపట్టే ధర్నాలో ఐదు జిల్లాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడినీ రెగ్యులర్ చేయాలని, 2022 పిఆర్‌సి వేతనాల ఎరియర్స్ వెంటనే చెల్లించాలని, వాచ్‌మ్యాన్ నుంచి షిఫ్ట్ ఆపరేటర్లుగా చేరిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా రూ.27,953 వేతనం చెల్లించాలని, మీటర్ రీడర్లకు పీస్ రేట్ విధానాన్ని రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, స్టోర్స్‌లో పనిచేస్తున్న హమాలీలకు బిల్ కలెక్టర్‌కు ఉద్యోగ భద్రత కల్పించి నేరుగా యాజమాన్యమే జీతాలు చెల్లించాలని, ప్రతి సబ్‌స్టేషన్‌లోనూ వాచ్‌మ్యాన్‌ను తప్పకుండా నియమించాలని, పేడ్ హాలిడేస్ అన్ని జిల్లాల్లో ఇవ్వాలని, ప్రమాదం జరిగినా, అనారోగ్యం పాలైన కార్మికునికి, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వమే పూర్తిగా వైద్యం అందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు చెల్లించాలని తదితర డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర మరపడవల సంఘం ఎన్నికల్లో కూటమి విజయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర మరపడవల సంఘానికి బుధవారం జరిగిన ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలపల్లి లక్ష్మణరావు విజయం సాధించారు. రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీసుల పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో లక్ష్మణరావును నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పేర్ల విజయచందర్ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పిసి అప్పారావు, ఫిషింగ్ హార్బర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నం బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మరపడవల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ, రెండేళ్లకు(2024-2026) గాను మరపడవల సంఘంకు కొత్త కార్యవర్గం ఏర్పాటుకానుందని తెలిపారు. ఒకటి,రెండు రోజుల్లో కార్యవర్గం ఏర్పాటు కానుందని తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌లోని పలు సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. అనంతరం మైలపల్లిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు పిసి అప్పారావు, మున్నం బాలాజీ, సత్తిరాజు, గరికిన పరశురాం, సిఎం రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు అప్రజాస్వామ్యం : జానకిరామ్

ఫిషింగ్ హార్బర్‌లో బుధవారం జరిగిన రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షుని ఎన్నిక పూర్తిగా ప్రజాస్వామిక పద్ధతిలో జరిగిందని ఇప్పటివరకు ఇదే సంఘానికి అధ్యక్షునిగా ఉన్న వాసుపల్లి జానకిరామ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలను రహస్య ఓటింగ్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయం జరిగిందని, ఆ మేరకు ఏర్పాట్లు చేస్తుండగా, 100 మంది కూడా హాజరుకాని సమావేశంలో ఎన్నిక జరిపారని తెలిపారు. 600 మందికి పైగా సభ్యులున్నారని, రహస్య ఓటింగ్ ద్వారానే ఎన్నిక జరగాలని డిమాండ్‌చేశారు. అప్రజాస్వామికంగా జరిగిన ఈ ఎన్నికపై తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి శుభాకాంక్షలు

అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా? అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాదవధార	9490099675
పాడేరు	9490099142		